UNIVERSAL
LIBRARY
OU_206027
UNIVERSAL
LIBRARY

Osmania University Library

Call No T81.6
V41K

Accession No T4865

Author వైటంల కవి

Title కైరవాల.

This book should be returned on or before the date last marked below

# కెరటాలు

వేదాంతకవి

[illegible] హక్కులు నావి

*

తృతీయ ముద్రణము ౧౦౦౦

శ్రీ కొండపల్లి

రాజమండ్రి

# కవితా రాజ్యం

ఇన్ని కావడిపెట్టె గ్రంథాల్ని యీనినయుగం మొత్తుబడ్డది. చచ్చుదవడలుపడి, మేతమేయటంలేదు. ఇట్లా లేవలేని దుస్థితిలోవున్న ప్రాచీనప్రబంధపురాణ పశువుల తోకపట్టుకొని కొంతమంది, కొమ్ములుపట్టుకొని కొంతమంది, లేవదీయటానికి పళ్లు బిగిస్తున్నారు. ఏం ప్రయోజనం? ఎంతముచ్చెమటల్ని పట్టించుకొంటున్నప్పటికీ లేవటంలేదు. పైగా, యీ లేవదీస్తున్నవాళ్ల బలవంతంవల్ల ఎందుకూ పనికిరాని పుర్రు పేడ వేసి, మురుగుచేసి, ముక్కులు పగులకొడుతున్నది. ఇది కరుడుకట్టిన చాదస్తసాహిత్య పండితులకుముక్కుకు ఇంపుగానేవుంది.

అంచేత ఈ గాంతు పతాలాలన్నీ యిటువంటి గవుళ్ళని కొట్టటానికి పనికిమాలిన పురాతనధోరణిలో డ్రిల్లుచేస్తున్నై. ఇంటికొచ్చి తండుల ధ్వంసంచేస్తున్నై. ఇంతచాదస్తసాహిత్య వస్త్రాదులంతా దేశంలో దేనికి తయారవుతున్నారో తెలియటం లేదు.

వీళ్లునడుస్తున్న దారిలో నడుస్తున్నవాళ్లుపాపం, ఈ పతాలాలజోలికి పోలేక గ్రుడ్లొప్పజెప్పి కూర్చున్నారు. వట్టి పాడుచప్పుడుచేస్తున్న పుస్తకాలకి భయపడి, కాళ్లబడి, భక్తులై భజనలుసాగించారు. ఇటువంటి అమాయకలోకంలో ఇంత

భయంకరసాహిత్య భటాచోరుల్ని లేకుండా చేస్తేగాని జగత్తులో శాంతి సౌఖ్యాలు కనిపించవు.

అందాకా మనెవ్వరూ మానవజాతికి కళాకాంతుల్ని తేలేరు. అంచేత మహాసముద్రమైన మహాకవిహృదయంలో భావాలు, అనంతకోటి కెరటాలుగా లేచి, అఖండభావాంబర వీధికెక్కి, మనోహరభావమేఘాలుగా దేశదేశాలకీ తిరిగి అమృతవృష్టి సమృద్ధిగాదింపి, రసప్రవాహాల్ని వరవళ్లు త్రొక్కించి యీవిశాల సర్వసర్వంసహాస్థలి సస్యశ్యామల భరితంచేసి విశ్వమానవకళ్యాణ విశ్వస్వరాజ్య సౌధానికి నవరత్నతోరణాల్ని కడతై. ఆనందతరంగడోలికలలో జోకొడతై.

ఈకెరటాలలో కనిపిస్తున్న, కవికర్షక చక్రవర్తి జీవితం ఎంత గంభీరభావబంధురమై విలసిల్లుతున్నదో పద్యాలబత్తులంతా చూస్తే! తమ మలారాల్లోకి క్రొత్తమేలిసరుకును తీసుకొంటారు. ఇంకా అహంకారపూజ చూస్తేమట్టుకు అంతా అహంకారకవచాల్ని తీసిపారేసుకొంటారు.

అయితే ఈకెరటాల్ని ఎన్నోతడవలుచూస్తేగాని మీలోంచి వుత్సాహతరంగాలు లేవవు. కవితాసింహాసనం కావల్సిన మహామహులంతా కెరటాలలో దూకులుపెట్టాలి.

వేదాంతకవి

కవితాసంస్థానం, బెజవాడ

# విషయ సూచిక


| | |
|---|---|
| ారిజాతం | పేజి |
| ్టం | |
| ్త్ర శిల్పి | ౧ |
| ్రరాజు | ౫ |
| అహంకార పూజ | ౧౦ |
| మజాకా | ౨౩ |
| తడాకా, మతాబా | ౨౪ |
| కృతిమేళ | ౨౫ |
| వికర్షకుఁడు | ౨౬ |
| కాల్వ, నేనా | ౩౭ |
| దుఃఖాంజలి | ౩౮ |
| కవిత్వము, కుకవులు సుకవులు | ౪౯ |
| భావకవులు, కవుల జీవితము | ౫౦ |
| కవిత్వం గిట్టని ధనికులు | ౫౧ |
| అందఱి పని పుల్లా సీదా అయింది | ,, |
| పిలుపు, గజేంద్ర మోక్షము | ౫౨ |
| పాటకచ్చేరి, దీవన | ౫౩ |
| మొఱగటం | ౫౫ |
| నాస్తికత్వం వద్దు | ౫౭ |
| మహాత్ముఁడు | ౫౮ |

ధర్మదాత ౫౯

భారతీయులు ౬౦

జ్ఞానియు, శూరుఁడు లేనిచో మూర్ఖుండవచ్చు ,,

గాలిదెబ్బలు ౬౧

ధన్యులు ,,

ఒక్కొక్క నాఁటి అవస్థ ౬౨

కూసము, కవుల తరగతులు ౬౩

లక్ష్మి, మాటలకు ప్రసన్నురాలు గాదు ౬౪

రామాలయానికి వెళ్లినపుడు ౬౫

రైతు నిరుత్సాహము ,,

కూలివాఁడు - యజమాని, కూలివాండ్రు ౬౬

దయాగల జమీందారు దగ్గఱకు వెళ్లినపుడు ౬౭

ఎందులో మీకు మాకు భేదము. ,,

నీ గొప్పలు - మా తిప్పలు ౬౮

ధర్మ సంస్థాపకులు ,,

ఆంధ్రులు ౬౯

పిచ్చితల్లి, పిచ్చితండ్రి ౭౧

సమస్యలు ౭

నీతివాక్యములు ౭.

వ్యవసాయము, ౭౪

సంక్రాంతి ౭౫

★

## కవన బాలిక

ముద్దు కవన బాలిక చెక్కుటద్దములలో
ప్రకృతి చక్కఁదనమ్ము జీవ సదనమ్ము
ప్రతి ఫలింపఁగఁ జేసెడి వాక్కునందు
నెల్ల జీవితములు విలసిల్లుచుండు.

పూల తోఁటఁ బసిఁడి కడియాల తల్లి !
నీ యిగురు వ్రేళ్లు పూల నందీయు నపుడు
పరిమళ కిశోర సౌందర్య భావలహరి
క్రుళ్లుబోతులఁ జంపు కోయిళ్లఁ దన్ను.

కరటాలు

గురువుగారు

మోహన కళా విలాసిని ముద్దుఁ జేసి
బహు సభా కర్షణీయుఁడై పరవశుఁడయి
ఆంధ్ర వాణీ మనోహరుఁడైన వాని
మద్గురుని వెంకటేశుని మఱువఁ గలనె.

మహారాజశ్రీ

సున్నితంబగు చిన్ని సూదితో జగమెల్ల
నూపిన బుద్ధి మహోద్ధతికిని
తెప్పపాటున మార్చి గొప్ప బ్రహ్మాండంబు
జల్లార్చుకొనుచున్న ఘాతములకు
ఒకని రోదింపించి మరొకని నవ్వించు
లక్ష్మీరమణి చంచలత్వమునకు
క్షణములో నాల్గు సాగరములఁ బుండ్చెడి
కష్టజీవుల సమ్మె కట్టులకును
గోలతో నూపిరాడక గొట్టుకొనెడి
వసుధ జాతీయ రాజ్యాల వారికెల్ల
పూజ్యమైన ప్రపంచ స్వరాజ్య మిచ్చు
శీఘ్రమే మా మహారాజశ్రీ రొక్కండు.

## విశ్వదాత

భూమికల గూళ్ళన్ని పొంగిపొర్లెడి యేటి
లోఁబడి యల్లకల్లోల మయ్యె
నగిషీల గిజిగాళ్ళు పొగ క్రమ్ముకొని కళ్ళ
గోతఁ గూలఁబడి సంక్షోభపెట్టె
బలిసెడి కోడె దూడలు బక్కచిక్కి పె
ల్లూబిలో డిగఁబడి యుసురు గొట్టె
తల్లడిల్లుచు తెన్గుతల్లి మూర్ఛిల్లె యె
వ్వాని యౌదార్యును గానకుండ
చల్లని యుదార గంభీర సారధీర
చారుగుణ చాతురీ భుజ స్కంధమందు
విశ్వమును మోపుకొనిన నా విశ్వదాత
విడిచితివ? మమ్ము దుఃఖపు కడలి లోన..

## పారిజాతం

అది హేమాద్రి వినూత్న రత్న శిఖరం
బై సర్వ సౌందర్య సం
పదలన్ గమ్మని పారిజాతముయి,
విద్వద్గేయ ధౌరేయమై
నది, కోటీశ్వరునిన్ ముదాన గని;
విన్నాణంబుగా దాని మే
ల్మిది కాఁబోలును గన్న్ర, నా కయిత తల్లి!
మూఁడు లోకాలలోన్.

ఆడుకో వచ్చెడి తోఁడి బాలకులలో
ముద్దు మాటలఁ గట్టు ముద్దులయ్య
బడిలోని కేఁగెడి బుడత ఁందతికంటుఁ
జాలి మెప్పించు వరాల తండ్రి
ఈఁదు జోఁడున కున్న కోడె దూడలలోన
సోయగ మొలికించు చాయగాఁడు
వాడ వాడలవారి చూఁడబోయెడి మూడిక
కన్నిఁట జాతకుఁ డైనవాఁడు

సుగుణ కిరణాలసామ్రాజ్య నోచుకొను దొంగ
వ్రజమునే నోముం బండించు పైడి మేడ
బంధుమిత్రులం గర్వించు బాంధవుండు
ఏమి కొదవున్న వాండె? కోటీశ్వరుండు.

మ్రోతం బెట్టెడి దాని గోతం గొట్టెడి వాని
తలమీంద పెఱుకొన్న తపసి గాదు
కప్పపిల్లలం దిన్న కట్టెపుర్గుల పట్టి
మోసం జుట్టు ధరియించు వేడంగు గాదు
ఎంత పెట్టినంగూడ మొగగం గొట్టెడి వట్టి
తిండిపోతులం గన్న దేబె గాదు
ముదిగొడ్డు నెక్కి సాములకెల్ల మ్రొక్కుచు
ముష్టి కేతెంచెడి మొగవు గాదు
కసరిపడు భార్య గడ్డము గాళ్లం బట్టి
ఆజ్ఞ తీసికొన్నట్టి సన్యాసికాదు
సంఘములు దేశములు చాల సన్నుతించు
శాశ్వత యశోధనుండు కోటీశ్వరుండు.

వినవమ్మా! యిటు చూడు, నీదు కవితా
పీయూష మందాకినీ
జనితానంద తరంగమంజులకళా
సౌందర్య మాధుర్య మె
వ్వని నూరించు? భవ బాధా కఠినమ్మై
బాధించు కాలాన, గై
కొన నేతెంచెం గదే ప్రసూనాళిహారి
కోటీశ్వరుం డింపుగాన్.

ఓ కోటీశ్వర! ఓ యుదారగుణ భా
గ్యోత్పన్న రత్నాకరా!
నా కష్టాల కుటుంబినీమణి సదా
నా బిడ్డ నేమాడ్కి గ
న్నాకై పెంచినదో కనుంగొని యిదే
నా కావ్యలక్ష్మీమణిన్
గైకోవయ్యా! యశోధనుండ వయి సౌ
ఖ్య శ్రీ చిరంజీవివై.

## కిరీటం

చిగురు కొమ్మల చిన్ని చిఱు నవ్వు కోయిల
తియ్య తియ్యని పాట తీసినపుడు
చల్లని కెరటాల పిల్లతెమ్మెరగాడు
ఘుమ ఘుమ లెన్నియో కొట్టినపుడు
ఇంపైన రతనాల శింపాలతా తన్వి
యిన్ని చఱదలు పట్టించినపుడు
పచ్చ పచ్చని పైరు పట్టుకుచ్చుల తల్లి
తెనుగుల పడగ లెత్తించినపుడు
జిడ్డువట్టి పేర్వడ్డ యీ గడ్డ మీద
మేలి నగిషీలు పడసి కాలి పాడ
త్రోవ జూపినది ప్రపంచ జీవకళకు
పెట్టెద కిరీట మాంధ్ర సామ్రాట్టు నీకు.

ఇది టోపీ యనుకొందు నేమొ, పొరపాటే నమాత్ర మీ ధాత్రిపై
పెదవిన్ దాటగ నీని ని కెవడు టోపీ పెట్ట దత్తుండు? న
వ్యదశాసంత దిగంత దివ్య కవితా వజ్రాంగి క్రొత్తావి చ
క్కదనా లొల్కు కిరీట మిద్దిరనుణా! గ్రంథాలయోద్ధారణా!

## ఆ ం ధ్ర శి ల్పి

చిఱువన్నెల్ కడు లేఁతచిన్నెలు విరా
జిల్లన్ వనాంత ప్రసూ
న రమాకాంత లలంకరించుకొను వి
న్నాణంబు లావణ్య సుం
దరి తారుణ్యము నీదుపాణిని బ్రశ
స్తంబైన వంచున్ ధరన్
బరుచూర్ నంది నిదర్శనం బిడియె న
న్నా! ఆంధ్రశిల్ప్యగ్రణీ.

మానవజాతిలోఁ బనికిమాలిన
చట్టున బుట్టి నందిము
న్ని నగిషీతనాన కడు నిగ్గులు
దీరి వినిర్మల ప్రభా
స్థాన మహేశ్వరాహ్వయుని తత్తడి
యై విలసిల్లి నేఁడు పెన్
దీనతనుండెఁ గారణము నీకొఱ
కేగద శిల్పిధీమణీ.

తరములు దాఁటిపోయె నవతారము
లెన్నియొ పుట్టిపోయెఁ ద
చ్చరితము లన్ని చప్పఁబడ సాగెను
గాని, త్వదీయభావ పు
ష్టి రభసమేమిగాక మృదు శిల్పి క
ళా నిపుణత్వ మెన్ని వ
త్సరముల నుంచియో చెడక చక్కఁగ
నున్నది శిల్పిధీనిధీ.

ఎంతో హర్షపయోధి మధ్యమున నీ
కేవెవియో నూత్న శో
భాంతర్బుద్ధికి తట్టు భావపు టలల్
వ్యాపించి దీపించి శు
ద్ధాంత స్త్రీలు వరాల ముద్దులిడు న
ట్లానాఁడు గన్నట్టి ని
సంతానంబుల నెల్ల వీడి యెట వా
సంబుంటి శిల్ప్యగ్రణీ.

వైరుల గుండెపై పదను శాతిన
ఖడ్గముఁబట్టి చూడ్కి చ
ల్లారని వీరపుత్రులు మహాత్ములు
సర్వకళాప్రవీణు లు
న్నారు కదా యిఁకే మను మనంబున
నుండక ఆంధ్రమాత క
న్నీరును గార్చుచున్నదిర నీకయి
శిల్పికళాధురంధరా.

సులలిత సౌందర్యశోభినివై వసుం
ధర, నీ నయనవీధి ముఱిసిపడఁగ
దినమణిహారలతికవై ప్రకృతికాంత
నీదు భావలహరి నీఁదులాడ
కమనీయ సుస్నిగ్ధ కమలమై యానంద
లక్ష్మి నీ నగవు టలలను దేల
స్తుతిసుధాంజలివై, భరతమాత నీ రత
నాల గుణ ప్రసూనముల నేర
విశ్వమును మోయు ప్రభుని గర్వించి మోయు
బసవదేవునిఁ జేసి ప్రపంచమందు
నీదు శిల్పకళా నైపుణి విలిఖించి
తన్పి తాంధ్ర శిల్పకళావతంస ! హంస !

రా రా జు

అది యెవరికిఁ గాలాడనీయని మహోగ్ర
దుర్గమారణ్య సంగ్రామ దుఃఖభూమి
అల్లదిగో! కోనప్రాణితో డొల్లుచున్న
వజ్రకాయము పాప మెవ్వాని కానో!

తడబడుచుండె నా నడక దగ్గఱ
కున్ జనుచున్న కొద్ది యె
క్కుడ చలిచప్పుడైన భయకంపిత
దేహము భారమై చలిం
చెడి మన మ ష్డయోమయపు చేరువ
చేర్చినదై ధరిత్రిపైఁ
దొడలు తునింగి పడ్డ దొర దుర్దశఁ
జూపె భయంకరమ్ముగాన్ .

ఒడలు జలదరించెనే యా రణోర్వి పైనఁ
జలిజ్వరమున తాకు నాదు వర్చస్సుఁ జూచి
గద్గదిక నిస్స్వనము మెల్లఁగా జనించెఁ
గూలఁబడి యున్న రారాజు గొంతు నుంచి.

ఇతఁ డింకన్ దలనెత్తు నేమొ యని
నేఁ డీ దిక్కునే మీరు న
క్కటిరా? చచ్చిన త్రాచుఁ జూచి మది శం
కింపంగ నేలయ్య? చి
క్కటి మీమీ కసిదీర్చుకొంట కవనిన్
ఖిన్నుండనై క్రుళ్ళి ద
క్కటి మీ కోటలచేఁ బెగల్చుకొని భ
క్షించన్ బ్రయత్నించుఁడీ.

ఈయెడఁ గల్గు బాధకు సహించితి
నింతకుమున్నె యైన యు
న్యాయరణమ్ము మాత్రము మహావ్రణ
మై వెతఁబెట్టుచున్న దీ

కాయము మంటిలోఁ గలిసి కంటికిఁ
గన్పడకుండ పోయినన్
దీయదు దానిబాధ కరుణించు నె
డందకు హత్తుకుండెడిన్ .

చక్రధరుండై యెదిర్చి త్రివిక్రముండు
ఫాలనేత్రుని నిలబెట్టి ఫల్గునుండు
అండయై యున్న గూడ భీమన్న నపుడు
పాడధర్మ బలమ్మె కాపాడు క్షేమ.

అట్టి యధర్మయుద్ధ నిపుణాత్ములు
ద్రోగయి యీ స్వశ్రేణి సా
మ్రాట్టుని పౌరుషాగ్రణిని మాటుఁ
నొక్కనిఁ జేసి యక్కటా
గుట్టుగఁ బెన్నొడల్ విఱుగఁగొట్టి కి
రీటము తన్ని పోయిరో
దిట్టయటంచు నేడ్చెఁ గడు దీనత
కానన లక్ష్మి గువ్వయై .

కుందుట యేలకే యడవి గువ్వ! కి
లల్ కరుగన్? మఱిప్పుఁ డీ
సుందరసుస్వరూపకుఁడు సొమ్మసి
లెన్ గదె! అక్కటక్కటా
యెందఱు వచ్చి పైఁబడిరొ యీ దొర
చల్లని చూపు పూయు పూల్
పందిరిఁ జూచుచున్ బ్రదుక వచ్చు గ
దే! బ్రతుకించు టెట్లనే?

ఓ సుకుమారదేహ! యిదిగో యభి
మాన సువర్ణగేహ! నీ
కోసము నక్కవచ్చి కడు క్రొల్పులిఁ
గానయ! నిన్నుఁగూర్చి వి
శ్వాస విషాదరోష భయసాగర
వీచికలందుఁ దెప్పనై
త్రాసుగ నూఁగు వాఁడను స్వతంత్ర
సుయోధన! సద్యశోధనా!

తోడరి రెండు పొట్టేళ్లు గ్రుద్దుకొను నపుడు
పాఱిపోఁ జూచెడి పోతేలు వైపు వాండ్రు
తఱిమి గొట్టు పోతేలును నఱికినట్లు
ఓర్వలేని మొగాలు నిన్నొత్తినవటె ·

అది నిన్నొకఁడని నల్చి వేపి తిను బా
ధా? యీ ప్రపంచాన, న
య్యాది జన్మించు సమస్తజీవులను ని
ద్రాహారముల్ ముట్టనీ
నిది; రారాజ! శమించ దెప్పటికిఁ ద
న్నిచుండు భీముండు దు
ర్మదుఁడై నీతల తన్నిపోయెనట? దు
ర్హాంకార ఘీంకారుఁడై ·

దాహమయ్యా! తెచ్చెద దొరా! ఆహా! యెంత
సన్నగిలెన నా యభిమాన చక్రవర్తి
దకుఁ నా యిటువంటి భూధవుఁడు మాకు
మొండినది నోరు నీళ్లు లేవేమి తండ్రి!

దిన్ని దేని కిచ్చావంటే
తెలివితేటల్లో దాక్కున్న అహంకారానికి

★

## అహంకారపూజ

ఓరి లంబోదరుని తండ్రీ ! ఓరి మొండీ !
గుడ్లుఱిమి పండ్లు కొఱికి రక్కుకొనకోరి !
మొండా కిట్లుంటివో పరితపించుకోర !
పరువు నీ కెంత యున్నదో బయటపడుగ !

ఒంటరివంట యెంత చెమ
టోడ్చిన కర్గని బండవంట అ
న్నింటికిఁ దోఁడుగా గొఱవి
నిప్పులు క్రక్కెడి యుడుకుబోతు ము
క్కంటివి యంట ! యిట్లలవి
గాని నినున్ గని లెక్కసేయకే
తుంటరినైతిరా ! ప్రళయ
తోయధిలోఁ బడఁద్రోతురా హరా !

దూఁకులు పెట్టి నిన్నుఁ బడఁ
ద్రోసిన తోయధినుంచి లేపు నీ
శోకము నాలకించెడి య
శోనిధి యెవ్వఁడు నేనుదక్క ? నీ
వ్యాకుల మింక కర్మ పరి
పాకముగానిదె తీరుటెట్లు ? ర
త్నాకరుఁ డైన దానికి భ
యాతురుఁ డై పడియుండురా శివా !

ఎట్టివొ లోతుపాతులు మ
తెవ్వఁడు తెల్పసి ఘోరవార్ధిలో
గట్టగ నిర్వురన్ మెడకుఁ
గట్టి నినున్ బడఁద్రోసినన్ జగా
జెట్టిఁగ నొడ్డు పట్టితివి
చెట్టులు గుట్టలు పట్టి ; గుట్టుగా
పొట్టకు బొచ్చ పుచ్చుకొని
ముక్కెదవేమిర తిక్కశంకరా !

అల మందాకిని మూఁడుకాళ్ల ముదివ
గ్గై మొత్తుకొన్నన్ మహా
బలవంతంబుగ నెత్తికెత్తికొని యే
వర్జంబులో బోతివో
జలగల్ చేపలు యెండ్రకాయలుఁ కదా
జన్మించె నద్దానికిన్
దెలిసెన్ నీ బలవీర్యసంపదలు ధా
త్రిన్ రామలింగేశ్వరా !

తాలాదోలికఁ జూతువేమి ? జడ ల
ట్టల్ గట్టి యూడల్ బలెన్
వ్రేలాడించెదు నీ మొగంబునకు దే
వీ మాధురీ ప్రేమగీ
తాలాప మ్మవగాహన మ్మగునటే
ఆ నెత్తిపై పిచ్చుకల్
నీలో రేఁగిన పిచ్చికెట్లు నగనో
లెక్కింతువా ధూర్జటీ !

పనివా ట్లెన్నఁడు లేని ఆ బసవుఁడే
వాడన్ దటస్థించెనో
వినువీధిన్ బగిలించు ఱంకెలు వృథా
వేయించి యీ బక్కచి
క్కినవానిన్ బెదరించి అక్కతన
కోర్కెల్ దీర గా వల్లకా
టిని పాలించుట కేఁగినావు గదరా
ఠీవిన్ త్రిశూలాయుధా !

డొక్కశుద్ధిలేక రొక్క మేమియు రాక
వల్లకాటి బ్రతుకు తెల్లవార్చి
గోల లేపుకొనుచు కొఱవి దయ్యాలతో
మిడిసిపడుదు వేమి గడుసువాఁడ !

అలకతో కంటి నలకలై కలఁకబెట్టి
జోడుపెళ్లాలు కన్నీళ్లు తోడునాఁడు
ఇంకొకరి మొదు రేడ్పు నీ వెట్లు విందు
పట్టఁబోకురా ! యే మ్రొక్కుబడి మహేశ !

భువనములన్ని కన్నములుగ
పొడ్చి కుదిల్చి మఱెక్కడెక్కడు
న్నవి సవరించు చిట్టెలుక
నాటిలగాయతు నేఁటిదాఁక అ
త్యవసరమైన నీ కుడుము
లయ్యను మోసి జగాన నీదు గౌ
రవమును నిల్పెరా ! పురహ
రా ! యెలువంటి కుమారుఁ డుండెరా !

నీవే రాజు వటంచు వాగెదరు గా
నీ మూగి భట్రాజులై
లావై నీ తల తన్ను రాజుపయి ని
ర్లక్ష్యంబుగా నుండె నీ
వేవో కోతలుకోసి మాకడ మఱి
న్ని లాగ యత్నించు చు
న్నావేమో ఒక గుడ్డిగవ్వయిన గాం
చన్ బుట్టదో జంగమా !

ఒక ప్రక్కన్ సవతుల్ గుటెంచి తగవుల్
హోరెత్త నోరెత్తి నీ
యక వేధింప, మఱొక్క వైపు మెడలో
హారాలు నేరాలు ల
కుకు పైగా, గొనితేగ, సింకొక దరిన్
కంఠీరవం బెద్దు మీఁ
దకె దూకంగ, విషమ్ము ప్రాగితివి కం
దా! యేద్వలే కీశ్వరా!

తొలకరి చేలలో మెఱుపు
దుక్కికి చింగులు ప్రక్క పాడు పి
ల్లల నీక పొట్టఁ బెట్టుకొని
లావయి పుట్టెడు సౌఖ్యమున్న క
ల్మష్ల దొరసాని ముండ్లపొద
లోఁబడి ఘోరవిషమ్ము గ్రక్కు త్రా
చుల బహుప్రీతిగా మెడకు
జుట్టితి వేమిటి కాటికాపరీ!

మ్రోతలు వెట్టి గోలపడి
　　　　పోయెడి పూళ్లను మంచి, కాసులన్
గోతము కెత్తు కాపురము
　　　　గుండము వేసి, విశాల విశ్వ వి
ఖ్యాతి మహాసముద్రమున
　　　　గల్పెడి దానిని సిగ్గులేక యే
మో, తలమీఁద పెట్టుకొని
　　　　మోసెద వెందుకు తెల్లదేవరా !

రకరకమైన దుస్తులు తు
　　　　రాయిలు డాబులు గంగిరెడ్ల వా
నికిఁ దగిపోయినట్లు తెగ
　　　　నీటుగ జూపుచు పుచ్చుకొన్న బొ
చ్చాకు తలమీఁది చక్కనిది
　　　　సిగ్గొలికించుచు లేచిపోయి, నీ
కిఁక తలవంపుఁ దెచ్చెగద !
　　　　యేమిటి నీగతి ? ఫాలలోచనా !

నీ వేమో లయకాల రుద్రుడవు
నీ స్నేహామృతానంద మా
ణీ వీణామృదుమాధురీగగన వే
ణీ రాణిసిన్ బట్టి మీ
హావేశమ్ముల పొంగిపోయెడి యతి
ద్రోరా సముద్రంబు, నీ
లావే త్రుండ్లక్కిలించి శోక నుండి చేస్
లాధంబు లేదో ప్రభూ !

కొరిడి కబ్బడి ముల్కతో బిగసి క
మ్ముల్ బద్దలై ఘోషింప
గర ఘోషన్ బహుళట్లుగా కసరి లో
కాలన్ని కంపించు మా
దిరి గ్రక్కించి విషమ్ము నెల్ల; భయ భ
క్తిన్ గాల్లు వట్టించి, నీ
సిరి చుక్కానిది బోడిలింగముగ
జేసిన్ గాదె రాజేశ్వరా !

కూర్చుని శివలేని ధని
కుంకు సఖుండని కొండ యెక్కి యో
దార్చి కుటుంబిని మణిని,
దారుణమైన క్షుధాగ్ని యెమి చ
ల్లార్చు కొనంగ లేక, తుద
కందతి కొంపలు మాయఁజేసి యి
ట్లార్చితి చిచ్చుదయ్యపు మం
టా దొంవైశివిరా మహేశ్వరా!

భోగము లేమి మొట్టనని
బూడిద దట్టముగా నమస్త వా
ఞ్ఛా గృహారాజ దేహా ధన
సౌఖ్యము లేగనిమాడ్కి యద్ది, వై
రాగిగఁ జేరి యొంత గిరి
రాజకుమారిని లేవగొట్టి యీ
డాఁగుడుమూత నాటకము
దాఁచఁదలంచి తపించితో మృడా!

నీ రజతాద్రి వెల్లకను
ప్రియాసుఖాలకు ఖర్చుపెట్టి, నా
నాగభసమ్మునగాఁ గల వి
నాయకులందఱకీ సేవఁజేసి, యీ
కొంగలు లేని దేశమును
గొట్టుకొనుండని వల్లకాటి సం
సారము నిర్విచారముగ.
జర్పితివా లయాకాలపాలకా!

ఇదిరా? నీ రసికత్వమోర! రసగా
జెవ్వండు నీ కళ్లు స్లో
నిదె నీ గుమ్మముఁ ద్రొక్కఁ డింక, మృదువా
ణీ గాన మాధుర్య ది
వ్య దశానంత దిగంత సౌఖ్య బహు బ్ర
హ్మానంద సౌందర్య పు
ష్టిది ముద్దాడెడి చక్కనయ్యని కిలాడి
మొట్లు హింసించితో!

ఊయెల లూగుచున్ తొడిమ
లూదని కన్నారి పూఁదోఁటలో
హాయిగ ప్రేమసౌరభంగ
హాస్యము లిచ్చియు విచ్చుచున్న మా
కోయిలజంట నిన్ గని, గ
గుల్కొని మాడి కంటి మంటచే
మాయముచేసి పోతివిర ;
మారణకాండ రాజశేఖరా !

ఈ హిమశైలపుత్రి, భువ
నైక మనోజ్ఞ సువర్ణగాత్రియై
స్నేహలతా ప్రఫుల్ల సుమ
జీవ పరీమళ రాగ మాధురీ
మోహము లేపి నీ సిరిని
బూడిదఁ జేసియు చిచ్చుయిచ్చి సం
దేహము బాపి పంపెనటె ?
దేవిడి లేవిడి కాగ శంకరా !

కోలకరి కన్నెకై మొనప్పగ
స్తూలశోభ జనుదెంచి గొప్పలన్
వలచెడి మా స్వతంత్ర స
భాస్థలి పెట్టుశిభంగి యుత్కృ భూ
తల మీఁద క్రుంగఁగా ప్రళయ
తాండవ మొనరుకు జేయుచుంటి ! వె
న్నెల రతనాల కోయవోర !
నిన్నెవరైన పరాభవించిరా !

నాలుగులు కట్టి దేవతల నోరులు
ఊరెడి కల్లుకుండ సం
బరముగ లేపి దాని రుచి
పట్టి మతెప్పుడు నిన్నుదరకు న
వ్వారి శిరసావహించని
వంగి సలాములు గొట్టి భక్తి త
త్పరతను నత్తికత్తి తయి
తరకల నాండవ లోకపాలకా !

కాల్లు గడచిన మొగ్గకి కాడికట్టి
మూఁడు మొనలున్న ములుకోల మూఁపుకెత్తిఁ
దున్నుకొని చల్లుకొని నాటుకొన్న దొరవు
బిచ్చమెత్తుచున్నా వేమి ? వెఱ్ఱివాఁడ !

విఱిగి పడుచున్న కెరటాల చఱపులు తిని
జడలు విఱఁబోసికొని కాలిజవకొలంది
రంగమున నాత నటరాజభంగిమంబు
దివ్యముగ జూపినావురా తెల్లని దొర !

మ జా కా

ఘుమఘుమ లాడు పదము లేరి కూర్తును
కవనంబు దవనంబు కరణి నేను
కమ్మ కమ్మని జీవకళ లెంచి చేతును
గానంబు ప్రాణంబుగాన నేను
భూమికి దూకెడి ప్రవాహము గూడి నడిపింతు
వాగ్ధాటి రిపుధాటి భంగి నేను
ఫెళ ఫెళా విఱుగు యుక్తులు నర్చి తేల్తును
వాదమ్ము బాధమ్ము పగిది నేను

నాకు రానిది లేదు చలాకి పోగ
డంబ మనరాదు ఇది యబద్ధంబు గాదు
యెంతవారికి నైన వేదాంత కవిని
కొసరు నా శపథం బిది రసికులార .

## త దా కా

ఇమ్మాయి పాచిపోయి గవు లెత్తిన
తొల్లిఁటివారి నోటిలో
తమ్మను నోటఁ బెట్టికొని తద్రావి
భద్ర మొసంగ్చు నాస్వతం
త్రమ్మును గప్పిపుచ్చి శపనంబులచే
దను నోగు లందచం
దమ్ముగ పంచఁ జేసికొను దక్షులం
కడయకాల మిద్దిగా.

## మ తా బా

భావము లేని శబ్దము ల భావము
లెవ్వరు మెచ్చరయ్య ; నా
ద్రావి సుధామయోక్తులఁ గింపులతా
కవితా విపంచిరా
రావము మేళవించి మాధుర శ్రుతి
కావ్యరసాల సాల శా
ఖావళి పల్లవించుటకు హాయిగ
కమ్మని జల్లు కొట్టుఁడీ.

## కృ తి మే ళ

కమ్మని జల్లులలో విఱిఁ
జిమ్మిన విఱిజాజిపూల చిఱునవ్వులలో
సొమ్ములు నెట్టిన పిల్లను
చమ్మగ సుఖ పెట్టఁజాలు సాహసివి సఖా .

ఈ పదమటి శాంబరము నో ల్లొందఁ బెట్టి
ముందు రోజులలో నానుమాని కోరి
నీదు మందువాలోనికి నేఁడు వచ్చె
ప్రేమ నేలు మండవ బుల్లరామయాఖ్య .

## కవికర్షకుఁడు

ఊహాపోహా లెడ్లింత మనోహారముగ
కలపు కోయు లక్ష్మితో కులుకు కొనుచు
మణులు పండెడి చేనుకు జనెడి వేళ
హర్ష మూనఁ గలదె కవి కర్షకునకు .

కష్టజీవాల కన్నీటి కాల్వనుంచి
చాల బోదెలు తీసి పొలాలు తడిపి
యూడ్చి పంటకోసము చెమ టోడ్చుచున్న
కలపు కర్షకుని మొఱ యొక్కరును వినరె .

ఇఁక తొలికోడి కూఁత దిశ
లెక్కడి వేళ, జగత్కిశోర గో
పిక దధిభాండ తాండవము
వెట్టిడిజామున మేల్లలాపు లొ
ల్లకు వడిగా కలమ్మును హా
లమ్మును గట్టి పురాణ భూమి ర
క్షకుఁడయి దున్నఁబోవు కపి
కర్షకునిన్ బడఁద్రోసి పోదురా.

ఆఁకలి మంట మండి ప్రళ
యాగ్ని కణమ్ములు చెల్గుచుండు ము
ల్లోకపు మండు టెండలకు
లోతుకు పోయిన బక్క డొక్కతోఁ
దూఁకుడుగా పొలమ్ములను
దున్నుచు రొప్పుచు సొమ్మసిల్లి నేఁ
డీ కవికర్షకుండు చను
టెక్కడికో కనఁ డొక్కఁ డేనియున్.

పరుగిడు పిల్ల తెమ్మెర కెరటాలలో
మురళీ మనోహర స్వరము లేరి
సుకుమార మొలుకు మొలక కిరణాలలో
కమ్మని సౌందర్య కళలు తీసి
కెంపు లీనెడి చిన్ని గిజిగాళ్ల గూళ్లలో
నగుమోము నగిషీ తనాలు తెచ్చి
హాయి గొల్పెడి గండు కోయిల తోఁటలో
రాలఁ గర్గించు కూలీలఁ బిల్చి

కోమలముగ తెనుఁగు తల్లి నోముకంట
కుప్పవేసిన కవికర్షకుని వధించి
పొట్టఁ బెట్టుకొనఁ దలంచు దిట్టలెల్ల
వీఁగఁబడి రయ్యా! మీఁట నీశ్వరుఁడు కలఁడా.

గోల కీచురాయి యాలలో శ్రుతిఁ గల్పి
ఝాలు కరుగు కరణి మేలుకొల్పి
లోకమును దహించు నాఁకటి చిచ్చార్పి
కఱవుకు బలికాఁడా కలపు రైతు.

ఎన్నో పట్టె తలంపు గూఁపుల వరా
లెన్నో నొసఁగిన్ రాల్పు న
ల్లెన్నో త్రోవల ముట్టడించి, కడగం
డ్లెన్నో ప్రసాదించు సం
ధన్వాంధున్ పరిపంథిసిన్ మొదలపై
వద్దన్న నెక్కించి యీ
తెన్నున్ సత్కవి కర్షకో త్తముని బొందిన్
ప్రాణముల్ తీయవే.

ప్రకృతి కళాప్రఫుల్ల సుమ
రాజకుమారి షికారు పోఁగలం
దురు కడు వేటగా తెరుఁగు తోఁటకు
బాటలు తీసి, ఖాడు వా
లకమున మన్ను కొట్టుకొని లాగెడి
కాళ్లకు సమ్మెవట్టి త
ట్టుకొనసి కావ్యకర్షకుని దొక్కలు చించి
పెకల్చె ప్రేగులన్.

నిలువున తెరపి లేని మాసుగులోఁ బడ్డ
రతనాల చేలలో రాలుబడికి
మేలిమికయి తప్పతాలు చెరుగఁబడ్డ
పసిఁడి కళ్లాలలో పట్టుబడికి
బక్క ప్రేగులు మాడి బిక్క మొగము వడ్డ
పెద్ద లోగిళ్లలో పెట్టుబడికి
ఆలు బిడ్డలు గోల జాలిగాఁ గనబడ్డ
మూఁగ దేవుడి గుళ్ల మ్రొక్కుబడికి

అక్కటా! యొక్క నెత్తురు చుక్క లేక
యెండి బొమికల గూఁడైన యీ సుకవి కృ
షీవలుని బొంది కదలించి దేవులాడి
కొఱుకు చున్నవి యెముకలు కుక్క లెల్ల.

ఈ వడగాడ్పు దెబ్బకు మ
హాస్థలి నూతులు తీసిపోయి జీ
వావళి గోలవెట్టు సమ
యంబున యే పెనుభూతి నూతిలోఁ

జీవన మింత చూచుకొని
జీవములన్ నిలపెట్టుకొందు ? యీ
ఆవిరికాలమం దెవరి
కైనను దోఁసెడు నీళ్లు పుట్టవే.

వాసము లన్ని కట్లు తెగి
పక్కకు నొర్గెడి పూరి కొంపలోఁ
గ్రాసము లేక, మూఁతఁ బడి
కన్నులు, డొక్కలు కొట్టుకొంచు నా
కోసము పొక్కుచున్న పసి
పాపలఁ జూడక, నక్కవంటి వి
శ్వాస విహీనులన్ బలుపు
వట్టెడిదాఁక జగాన మెపితిన్.

అలయక నీళ్లు మోఁత కఱి
వైనను దున్నడి నాము దుక్కి ఎ
ద్దుల జవసత్తువల్ తినుచు
దుబ్బులు కట్టిన పైరులోఁ, కొనా

కులు రతనాల కంకులు ది
గుల్ వదలన్ తెగమేసి బల్సి, నా
పొలమును నన్నునున్ వఱద
ముంచె కృతఘ్నుం డొకండు ధూర్తుండై

కనుమూతన్, బడసీక, నడ్ములు వడన్
గష్టించి యేఁడాది పొ
డ్గున సాహిత్య వయః పటుత్వమును జిష్ణున్
[illegible] తోఁ
దోసకన్ జేయుచు తెన్గు తల్లి పొల ముందున్
గన్న నా సస్యల
క్ష్మని మూధాత్ముల కంటఁ గట్టిన మహా
మేధావినిన్ గంటిరే.

పట్టు తివాసిపైఁ బసిఁడి
పాదము వెట్టి వరాల తండ్రులన్
పుట్టెఁడు ప్రేమతోఁ గసిన
పున్నెపు తల్లికి దేనికోసమాం

కట్టడి బ్రహ్మనేఁడు వడి
కట్టుచు నిట్టి కసాయి జాతినిన్
పొట్టను బెట్టెనో, కడుపు
పూర్తిగ బ్రద్దలు కొట్టుచుండెరా.

మెరకను బట్టు గడ్డికి భ్ర
మించెడి గొడ్డును గొట్టి పచ్చి నె
త్తురు కడుపార త్రాగి మెడ
త్రుంచెడి పచ్చి కసాయివాఁడు ట
క్కరితన మందునన్ గఱకు
కత్తిని దాచి గులాబియత్తరుల్
మెర మెరలాడు గాడ్పునకు
మెత్తుచు వచ్చెను వెన్క నచ్చెలీ.

కులుకులు కుల్క నా పసుల
కొట్టములోఁ గల చిన్ని లేఁగ దూ
డలు సహితంబు ఆ దిగిన
టక్కరి వైఖరిఁ జూచి, కట్టుకొ

య్యాలు పెకలించి మీఁదఁబడి
యప్పుడె ఎఁర్పిడి బాగ చేయ పోఁ
దలఁచెను, నేను నా తెలివి
తక్కువె కన్గొనలేక పోతిరా.

మాఁగిన రొచ్చులోఁ బడి నె
మల్చని చాకిరితోఁడ నేను జో
రిగల స్రోత మెక్కువయి
వేఁస్పుచు కొట్టము లూఁడ్చుచున్ మనో
రోగముతోఁ గృశించఁబడు
రోజున వచ్చి కసాయివాఁడు నా
యోగముఁబట్టి చూపుటకు
యుక్తిగఁ గొనిపోయె గోతికిన్.

కమ్మని పాలపై తరక
గట్టిన మీఁగడ జిడ్డుజేసి ది
వ్యమ్ముగ తెన్నుగడ్డ జవ
పట్టుగఁ జేసెడి, పాడిగొడ్ల దుః

ఖమ్మంక పొంగి పొర్లి నిజ
గమ్మల నుంచి కసాయివాని కా
లమ్ము సమీప మమ్మోడి క
తలి నాలు దిక్కుల లేవ దీసిరా

మొదలు విఱచు పైడి మేడలు గను లేపి
దడి లేని గుడిసెలోం బడెడివాని
పొట్ట మాడ్చెడి బిరుబొర్రలు తెగకూరి
పేదవార్క లెగర వేయువాని
నలగం ద్రొక్కు నగాలు పలుగువాడికిం దెచ్చి
గతి లేని నడకతో చితుకువాని
అలిసిపోవని మేని కత్తులను గొట్టి
చెమటవు నీంగ బుట్టి మిడుకువాని

తేనెతో, దిక్కు మొక్కేమి లేనిదరికి
తీసికొనిపోయి కఱకుకత్తిం బయికెత్తి
తెనుగు రక్తము పిండిన తెనుగుపంట
పంచిదాంక క్రూరుడు చేయి దించ లేదు.

నగిషీ లన్నియు నొలికెడి
నగుమోము జగాన జాల నాణెంబులతోఁ
దెగఁబడు జీవకళాఝురి
పొగడించిన కంటఁ బొంగి పొర్లెను జలధుల్ .

ఉచ్చులు బిర్రుగా బిగిసి
యూపిరి యుక్కిరి బిక్కిరైన యీ
పిచ్చుక పిల్లలన్ గని ద్ర
వించి ప్రసన్న మనస్సుతోఁడ వా
క్కిచ్చిన తండ్రిగూడ యిఁక
యే చలి చప్పుడు రేగకుండ ని
క్కచ్చిగ దాఁటవేసెడి మొ
గమ్ముఁ గనుంగొనుఁ డేమి రోజులో .

లేఁత యిగుళ్లు చాల యవ
లీలగ మెక్కి సమస్తసౌఖ్య వి
ఖ్యాత సువర్ణ చూత శుభ
కౌతుక సౌధము పైన నిక్కి, అ
మ్మా తెగనీటుగో టొలకఁ
బోసెడి యిప్పటి గండుకోయిలల్
ప్రీతి మఱొక్క కూఁతఁ జెవి
బెట్టగ నిచ్చున యేమి రోజులో .

## కావ్య

తియ్య తియ్యని యీ కడ్వుతీపి కొద్ది
కన్నవారికి నా చిన్ని యన్నపూర్ణ!
మాటి మాటికె నింత కన్నీఁటి కాల్వ
పొంగి పొర్ల నీ వెచటికి పోతివమ్మ.

## నేనా

పాకీవాఁడను నేను విద్వాంసులార!
కలపు చీపురికట్ట నిమ్మ-రవఁ బట్టి
మానవుల మనోవీథి సంస్థానములను
బూడ్చు చెత్త చెదారమ్ము నూడ్చుచుందు.

## దుఃఖాంజలి

జీవను గాచుకొంటకు వి
చార ముఖంబున నుండ నేల ? నన్
చావఁగ మోది నాకలిన
శల్యములన్ బగులంగఁ గొట్టి నీ
పావల వాటకట్టియాల
కయ్యవి భద్రముఁ జేసికోఁ గదే
ప్రేవులు బైటఁబడ్డ నిరు
పేద విషాద కుటుంబినీమణీ.

బాలకుపాలు లేవని చ
న్నాల్లను బట్టఁగ నేల ? సర్వలో
కాలు బుజాల కెత్తికొని, కాలము
వెంట మహాప్రయాసచేఁ
గా లెటు మోపుకొని పశు
కష్టము మోఁదుము ; నీళ్లు మేఁత ప
థ్యాలకుఁ గూడ లేని విల
యానికి వచ్చె కుటుంబినిమణీ !

మీ రెవరు స్వామి మావంటి వారి కడకు
శ్రద్ధగా వచ్చి చెవి యొగ్గి సిక్కు లైరి ?
యిచటి గాలి దుమారమ్మ దెంత లోన
లేపికొని వచ్చెనండి మీ గోపురమ్ము.

ఈ మృగజాతి యీ పరిమ
హేతువు వచ్చి కసాయి జాతి యీ
భూమినిఁ బుట్టుచున్న చెడు
ముఱ్ఱుడు కాలములో రుచించు నే

కోమల మాధురీ సుకవి
కోకిల గానము ? ఘోర వీర సం
గ్రామశ్రుతి ప్రతిధ్వనులు
కమ్మగ నాటును గాని సోదరా !

నమిలెడి కష్టకాలమున
నాలుగు డబ్బులు డాబులైన లే
క ముఱుగు దారిలో గుడిశె
గాబు షరాబు ఖరాబుగా లభిం
చమని జపించు చుండునటె
జ్ఞాన ధనుండు మఱెవ్వఁ డైన ? యీ
నమిలెడి నా యవస్థను క
నాలి వినాలి తెనాలి నచ్చెలీ .

నీళ్లు నిప్పులు లేక తోళ్ల గుడ్డలు తీక
ముఱిగి నీ వెనువెంటఁ దిరిగి నాను
వేళ్ల కన్నము లేక కీళ్ల నొప్పులు వోక
అరిగి నీ గుడిపంచ నొరిగి నాను

కను మూతఁ బడనీక కొనప్రాణిఁ బోనీక
కలలు నీ దయవల్లఁ గాంచి నాను
తలవాఁకిటను బుట్టు చలి చప్పుడునుఁ బట్టి
తుళ్లి సి పసి బైటఁ దొర్లి నాను
పొట్టనిండఁ త్రేఁపుగు నీవు పెట్టి వాఁడ !
ఫాయిదాలేని నా ఖుబా సెయుఁబట్టి
వేయి కనులు తెఱచి వచ్చి పోయినాను
యేమి మూచెద పి కి బ్రతికించఁ గలవె ?

నవనవలాడు పచ్చని తీ
గొమ్మలు కొత్తపడి సాడి గొప్ప వం
టివి కవితా విశారదలు
నిగ్గుగ పెట్టినవంటి లేఁగ లీ
భువనము లన్ని మోయుటకు
ముద్దుల మాటను గట్టుచున్న ది
వ్య వనము నుంచి ఆ కటికి
వాని దుకాణము లోని కేగరా .

కొటేగా॥

కడగండ్లన్ బడు కొంపలోన కవితా
కన్యాలలామం బడె
కడ దీ ప్రాగ్భవముం జేసి పుట్టించినా యా
కడ- జాతీ యీ పైడి మే
డల లోపనే నవరత్న దీపికల వే
డ్క-న్ దూగు మెల్పంతి; యి
ట్ల్యేడ సద్గాని నిహీన దీనదశ నే
నేడ్చెచ్చి మూర్ఛిల్లితిన్.

నా యీ యేకపువల్లం బుట్టి హానుని
ధ్వస్త్రగ్రావ సంఘాత గం
గా తోయా యమునా స్రవంతికలు నే
కాత్మాతిన్ నన్ మహా
శ్రేయోదాయకమైన రీతిం గరంగిం
చెన్ గాని, సర్వాత్ముడు పై
నీ యుద్యోగి శిలామనస్సుం గరంగిం
చన్ లేక పోయెన్ గటా.

నవమాసంబులు మోసి కాంచఁగల పం
చప్రాణముల్ పై నిగా
ఢ విలోకించి, పాలబిడ్డఁ గని యు
త్సాహంబుతో తేమ న
ల్లివలెన్ నా లలితాంగి కన్న కసుగా
లేలాంఛతిన్ పెంచు దా
నవ్యత్రై మానవనాథు లా పృథివిలో
నన్ జంపనా కీర్తికే

ఘన నిర్వాణ సుధాకమోగఁ బెంచ్రేఁ
గంసుండు తాఁ దోడఁ బు
ట్టును భావన్ జెఱసాలఁ బెట్టి యుగచా
ట్లున్ బెట్టి మహాప్రేరికిన్
జనియింపన్ బక్కు గుబ్బు నెల్ల వధియిం
చన్ బోవు చందంబు నేఁ
టి నృపుల్ నా కవితా లలాములను ఖం
డింపన్ బ్రయత్నించిరే.

బామికల గూండుగా నిలయు
పూరికుటీరములో క్షుధాగ్నివిన్
సమిధగ మార్చు పేదకవి
నాథుని ముద్దులబిడ్డయైన ది
వ్య మృదులవాణిఁ గావ్య తరు
ణీమణి నక్కట! యీ కిరాత భూ
రమణుల పొట్టఁ బెట్టికొను
వాఁత విధాత విధించె నేమొకో.

ఇంక విషాదగేయముల
కే కవితా వనితా లలామ యీ
వంకఁ గపోత మట్లు కొన
ప్రాణముతోడను మూల్గుచున్న దా
పంకజ సంభవుండు పరి
పక్వ రసాన్నపు విశ్వభాండమున్
బొంకులు సేయ రా దఁటె వి
వేక ధనుల్ కరుణింపకున్నచోన్.

ఆకృపాలు ...యములు పరిత్రి నల్ల
పసి మొనర్చు మబ్బుపొరంగి మాటు గొరలు
కానరాని యీ కవిపాత్రీలోని గద్ద
యీంకకే దద్దరిల్లి ... నరా ?

గుసగుసలాడు యీ పిరికి
గుండెలపై రేటు లీ ప్రచండ వీ
ర సమరసింహ సాహస క
రాకమౌ మార్గము లాక్రమించినో
అసలు మహానుమాన విష
యం బిది ముష్కవను వమింత సి
రిసముగ భాగతీయుడు ని
రస్మరణీయుడుగా నడించెనే ?

ఆ మొగబడ్డ సింహ నివ
హాంబులపై బసి పట్టి నూరిణో
పాయము లెల్ల బన్నుచు దు
పాకులు ప్రేల్చుచు వల్లకాటిగా

జేయుచు పేటకాండ్రు గా

నిలువఁ జేయుచు కన్నతల్లి దీ

ర్ఘాయువు నీయఁ బోయిన భ

యంకర మేదిని వణకఁ జూతురా.

పట్టు పందిరిలోని చిట్టి దాంపత్యంపైఁ

పిడుగు కైన వ్రాఁ గుప్పించినారు

నిండు గర్భములోని పిండము వసివట్లు

సింతులఁ బడఁ గ్రోసి యూడ్చినారు

ముక్కుపచ్చ తల్లికై మొత్త్య కుత్తుకల నెల్ల

నడి యెడారులలోన నడిచినారు

కట్టుదలగ నిళ్ళు ముట్టని దిట్టల

బరిమికొలఁది మెడ నులిమినారు

కలియుఁబాకు గదుపులు కాట నొలిచినారు

తోఁక త్రొక్కిన త్రాఁచులై లోక భీక

ర బడబాగ్ని ఖండములను గక్కి గ్రక్కి

రోయుచున్నారు ప్రేగులు తీయువారు.

ఏ నదీతోగిళ్ళలో నిప్పు కణికలు
ధారగా నింకా జల్లార లేదో
ఏ గర్భగోళాల్లోంచి నెల పిండాలు
చెదరి భూస్థలి నింక చితుక లేదు
ఏ కష్టజీవుల కోటలు గుప్పిళ్లై
తల్లి కడుపుల నింకా దగ్గ లేదో
ఏ పాకల తొడిగిన గోడ ప్రాణఘోష వాంఛ
చిగిర్చి ప్రాణాలింక నిల్చవ లేదో.

ఏ మహా వజ్రకాయుమ్ములే కినాయి
త్రవ్వ ఖడ్గ ఖండాలు కరక తెగులు లేక
ఏ ప్రతిధ్వని నెత్తు మహా ప్రశ్న
నిద్రం బట్టనీయటం లేదో నా విభవానికి.

బాపును లెక్క-సేయుని యీ
సహస్రపు బాపును దెబ్బకొట్టి యే
దేవుని ముందు పాట్లకయి
డబిరగొట్టు సొగసుల్ల పెట్టి పో

కాంవళి కట్ట విప్పక ధ
యాంకర హుంకరణ ఖడ్గ దేవతా
సేవకు నవ్వు నవ్వ వెదఁ
జిమ్మెడి శత్రుములో్ప మగ్గెదన్
చిక్కని వీర రక్తమును
జిమ్మెడి కూంతలకు వచ్చి గొప్ప పే
రెక్కన కోసి పుంజాలు ము
తెక్కు తెగించి బిగించి నమ్మ లా
యుద్ధ కేంగాకి కత్తులకు
చూపిరి తిత్తుల నిచ్చుమన్నవో
డొక్కను జేర్చుకొంటకు వ
ఋన్ కవిలేఖిని నుంచి గాథలున్ .

సిగ్గును చూచి, పోదిక నుం
సిగ్గుగ ముగ్గుకి వచ్చి నచ్చునో
దగ్గఱ దాత చూచి తెగు
దతునిసి మెచ్చని కారణమ్ముచే
హగ్గము లిచ్చి యిట్లు మునుఁ
వచ్చిన చొప్పున దారిఁ బట్టుమీ
సిగ్గిక వచ్చుదాఁక హా
శీలన లేసి ప్రపంచ సారథీ !

కవిత్వము

భావావేశమునచే జనియించు కవితా
నద్యంబయూ తన్నిజ; భా
షా వైదుష్యము చే విలాసవతియై
శ్రావ్యంబుగా గానవి
ద్యా వైశాల్య ప్రదేశముల కే
గాంచుచున్నతో నదీ యది
జీవంబైన ప్రపంచమున్ స్వర్గ కళా
శ్రీ మాలికన్ జేసెడిన్.

కుకవులు - సుకవులు

తలపోయన్ వడగళ్లు నిర్మలములై వి
స్ఫారంబుగా రాలి ని
ష్ఫలమై పోవుట లేదె యాకర్షణీ న
ల్పాయుష్యంతో నిద్దినం
బులలో నెందఱు పుట్టిరో తప్పుగ న
న్మక్కుల్ విసా; సత్కవుల్
సెలయేళ్లంబలె వాగ్ఝరీ నిరతిచే
జీవింతు రెల్లప్పుడున్.

## భావకవులు

భావకవితా వధూటి యాంబ్రహ్మకవుల
నెంద తెండతే స్పృజియించె సిజ్జగాన
ముకిటి గొడుగుల కైవడి కుకవి తలలు
మొలచుకొని వచ్చె బంగారు పుడమిపైన.

## కవుల జీవితము

ఆ కవీంద్రపు కొండలు మహాత్మున
వృత్తము లెన్ని హాయిగాం
జీకును జత లేక కులశీలము
పీడక లోభ మోహా క్రో
కాకులితాగ్నికీల విలయంబున
వాడక బల్ చివుళ్ళతో
పోకుగ కాలమంత గడపు సొంపున
సత్కవు లున్న మేలురా.

కవిత్వం గిట్టని వనికులు

కువలయ మందు నీ ధనపుకొండల
గుండెలు వ్రాతిబండ లీ
నవరసయుగ యంత్ర శాస్త్ర భవనమ్ముల
కై పిపిరోగిమానుగా
ని ; విజయ సద్యశోనిలయ గ్రస్రాం
సౌరభ మెల్లదిక్కులన్
దపించును గొట్టి గుర్తు సు... కవి
రాజులు వెంపు జాలురే ?

అందలిపని వుల్టా సీదా అయింది

రాజులు బూజుపట్టిరి తేజులు
వైశ్యులు భోర్లవైచి
రోజున ఆర్థికస్థితి విరుద్ధ ప
థంబున బ్రాహ్మణులాడ
తేజుల గ్రాడియేటులు విలేజులం
జొచ్చి నిరాశులైరి ; నీ
రాజన మాచరింతుము ధరాస్థలి
నీ కిరణ గావ్య కన్యకా .

## పిలుపు

ఇదిగో! ముగ్ధమనోహరాంగ కల్పడి కుమా
రీ! సుగుణ సౌందర్య సం
పద లీ సత్కవి సార్వభౌముల సభా
భాగంబులై కప్పి కో
మీకు లాశీర్వచన ప్రభావములు దీ
వింపంగ కౌతూహలం
బెద నూలోక్తిని నూత్న భావముల నీ
వే! నా ప్రసూనాంజలీ.

## గజేంద్రమోక్షము

వైరపు వాంఛ తోన్ మకరి పట్టిన
దీరము చేసి గొప్ప సం
సార పయోవనంబున ప్రచండ బ
లాఢ్యుడు రోష వేష వా
క్ష్మీరమణుండు నస్తుడు గజేంద్రుడు
పెన్గి పెనంగ లేక క
స్థిరయి కాలచక్రధరునిన్ బ్రణు
తించి దరించ నెంచియున్.

## పాటకచ్చేరి

కరువమున్నల్ల మాడ్చెడి యపశ్రుతి
గాయక వాయసమ్మొ ద
గ్గఱ బహుధా మృదంగ ఘుంగుజ్జ
నిర్ఝరణీ తరంగ భీ
కరతర నిస్స్వన ప్రకర గర్వము
జంత్ర సుఖస్వానమ్ము సుం
దరముగ నుండె ; గాయకుండు దక్షుండు
నైన మఱెట్లు నుండునో .

## దీవన

చారెడు నావఁ ద్రాగి యుగ
చాల్లకు పాల్లకు నేగి కద్దు చ
ల్లారవలేని కష్టముల
నాలియుఁ దాను సమిష్టిభావ గం
భీరతఁ బంచుకొన్న నిరు
పేద కుటీర విశాలస్థితి సం
పారము మీను తారకలు
స్మారకమై తగు చిట్టి దంపతుల్ .

ఈ చిఱునవ్వు గువ్వ లిప్పు
డేకముగా చిఱుజాజి పువ్వులై
పూచిన క్రొత్త కాంపుంపు
పూల వసంతంబున బ్రేమసౌగంధ్య
బీ చలిగాలి దెబ్బలతో
యిద్దఱు గుస్పుచు దేనమూంట చేం
జూచి పరించు పుత్రఫం.
సంపద లన్ని గతించు మండెడిన్ .

ఇదిగో ! నా కవితారసాల తరుశా
ఖ ! నిన్ను సౌందర్య సం
పద లీ కన్నుల తేంజిగుళ్ళు గద నా
పల్యాంబుం గాపాడు న
గ్నద గంగా తటినీ తటాంచల కళా
మాధుర్య శీతానిలం
బదిగో ! గైకొని వీచుమా ! ప్రణయ రా
జ్యం బేలంగాం జేయుమా .

సరళగుణ ప్రసూనలత
చక్కని నోములపంట కొత్త కాం
పురమున సిగ్గుగా చిగురు
ముగ్గులు పెట్టు వరాలమొగ్గ నీ
చిఱునగుమోము చంద్రికర
చించిన ముద్రిక యీ నవీన సుం
దర కమలా మనోహరిక
దా సుఖయింతు వుమామహేశ్వరా.

మొఱగటం

ఎక్కడి నుంచివచ్చా నడి
యెచ్చటికో జను బాటసారి నొ
క్కన మార్గమధ్యమున
నేగక చల్లని చెట్టుకొమ్మపై
కెక్కి చలించి విప్పి భుజి
యించు సమీపమునన్ మహాశతో
నక్కిన కుక్క మాపు లేక
నా మొగమెల్ల పగల్చి మొల్చెనే.

[illegible]

కాఁకిన యెండకాఁగకు ని
దాహము పుట్టి మఱింత మందు సె
ల్లాకటి మంటలోఁ జలిఁది
యంతయు మెక్కెడి బాటసారి పు
ల్లాకును గూడ మెచ్చఁ గను
పాకటి గుడము నందు వేయు
మో కద దైవమా యాచుచు
మూర్ఖులను కుర్కగ నావులించితిన్ .

*

ఆఁకటి చిచ్చు
యున తో ఛాయను మిత్రమించి పైఁ
గాకయుఁ దగ్గి చల్లఁబడఁ
గాని తలుపులాన లేచి, పాంథుఁ డే
కాకిగ సాగి పోవఁగ నె
కన్నులు పిప్పుచు వాఁడు తిన్న పు
ల్లాకుల నాకి నీరసము
నంది చిరాకుగ మొగ్గుచుంటినే .

మొఱుఁగుట కర్థమేమొ కనఁ
గోయెడి కాలము వచ్చుదాఁక దు
ర్భర జఠరాగ్నిగోళ స్రుతి
భగ్న విదారుణకీలఁ బుట్టు నా
మొఱుఁగు ధరిత్రిపై నుఱుము
పోలిక నైయె వినిపించు నింకఁ గ
న్నెఱుపున పెల్లుగా పిడుగు
తెల్లెడ రాఁబను పాఱఁ జూడుఁడీ.

## నాస్తికత్వం వద్దు

కలఁడు కలఁడన్న పలుకు వృథమ్ము సుమ్మి
లేఁడు లేఁడన్న శబ్దంబు మోదు సుమ్మి
మ్మోఁడు సేయుట సులభమ్ము పుడమిపైన
జెట్టుసేయుట కష్టమ్ము శీఘ్రముగను.
ఊపిరి దేహమం దొకటి
యుండిన యింద్రియకోటి యాడునా
యూపిరి లేనిచో జరుగ
దొకటి దానినిఁ జూపుమన్నచో
రూపము లేని దయ్యది వి
రూపణ కెన్నయి రాని మాత్రమే
యేపని యింద్రియాళి ఘటి
యించు? ధరిత్రి స్వతంత్ర శక్తితోన్

౩౦౧౪౮

## మహాత్ముఁడు

మోళ్లగుడ్డను బెట్టు నేల్లు పన్నేంలు వెట్టి
ధాటిఁ జేసిన బోసినోటి మురళి
ఆలు కలఁగు పాట్లు గోల పుట్టగచాట్లు
మోసుకొన్నది వెన్నపూస మనసు
కొండల దొర్లించి దండులఁ బొర్లించి
పస తగ్గకుండెను ముసలి మేను
చక్రవర్తుల మూఁక శక్తిమంతుల సందు
బెదరకున్నది గదా పిలకజుట్టు
ఏ యఖండ తేజస్సు తదీయ దివ్య
గురవర్చస్సులో వెల్గి వైరి వీర
గజపతులఁ గట్టుచున్నదో గాని ధరణి
పుట్టదమ్మహాత్మునివంటి జెట్టి యింక.

మారఫిరంగిలో డాగెడి దొరల నెల్ల
మూఁడు భువనాలవారు మా రాదనట్లు
తుదకు ముసలమ్మ చేతిలో కదురువట్టి
బెదరఁ గొట్టిన మొనగాని కెదు రెవండు.

గురా

ఇందుపల్లి ధర్మదాత

కలమునఁ గుల్కు మామక పి
క స్వన మంజుల మాధురీ కళా
తిలకమ్మొ, నిన్నుఁ గూర్చి విను
తిన్ గణుతిన్ కవితన్ భవద్యశో
సులలిత పారిజాత తరు
శోభిత శాఖల పైన ఖిన్న మై
నిలిచె, భవత్సుఖాళి గతి
కే నిఁక చెప్పఁగఁ జాల నాగయా.

బిడ్డల వంకఁ జూచిన ద్ర
వించె మదీయ శిలా మనస్సు, ఆ
బిడ్డలఁ గన్న తల్లి కని
పించిన కంటి తుషార మెప్పుడీ
గడ్డ సమస్తమున్ తడిపి
కాల్కు దరున్ సమకట్టనిదా, పే
ర్వడ్డ సునామధేయ! పసి
పాప వయా? ముసినవ్వు లేమయా?

## భారతీయులు

ఎపుడు డీకొనడి మదపుటేన్గుల మొదడు
చిట్లగొట్టు సివంగి జట్ల వలన
కడలేని మృదువాణి నొడిగోనఁ గలవాని
నోరెత్తనీయని వారి వలన
చెమట బింగావు లోని సిరులు సూందరి మేని
కందకుండఁగ నేలు ఘనుల వలన
ఎగిరిపోయెడి ప్రాణి కెదురు పోయినఁ గాని
నిలువ నేరని దయానిధులవలన
సకల దేశ నిరంకుశోచ్ఛ్వాస వేష
భాసురా వేశ జీవితాభ్యాసములకు
గ్రాస వాసములకును సంగ్రామములకు
దిక్కు మొక్కరి మా భారతీయులెల్ల.

జ్ఞానియు, శూరుఁడు లేనిచో ముప్పువచ్చు

తమను తెగఁగోయు బ్రాహ్మణోత్తముఁ డొకండు,
తగిన భాగ్యాభిమానంబు పగిది తినదు
దేశ గౌరవం బేలు క్షత్రియుఁ డొకండు,
లేని గడ్డకు నగచాట్లు గానవచ్చు.

## గాలిదెబ్బలు

ఆ కుటీరమువిూంది యాంకులన్నియు లేచి
పక్షివీథుల విరణుపడం దొడంగె
ఆ కొంపపై నుండు కాకివాసము లన్ని
కట్టూడి దిక్కు లేనట్లు జారె
ఆ గుడిసె నడిమి బొంగపు కట్టాడి
జాలి యొక్క డటంచు నేలం గూలె
ఆ వల్లకా దయినట్టి యింటి సలుపై
పుల గోడలను మాందులుగ నుండె

ప్రళయకాల బీభత్సముద్ర పరివేష్టి
త ప్రభంజనాఖండ దోర్దండ పుష్టి
పై విజృంభించు ఝూంఝుదేవతకు తుదకు
పూరి కొంపలో గోల కాంబోలు దొరకె.

## ధన్యులు

ఏ వజ్రకాయంబు లీ గడ్డకై పెనం
గి తునిగి యండమాన్ క్రిములు నయ్యె
ఏ సింహ గర్జన లీ దేశ బానిస
త్వము బాపుటకు సముద్రమునం గలిసె

ఏ ప్రతాపశాలులీ ప్రపంచపు శౌర్య
బడబాగ్నికీలలై బయట పడరు
ఏ గంభీర హృదయులీ దిక్కుమాలిన
దేశంబులో బుట్టి దీనులైరి
ప్రథన చండ ప్రచండ సర్వక్ష ఘన ప
రాక్రమ యశోధనులు పునర్జన్మలెత్తి
తల్లి కన్నీటి కాల్వ సత్వరము కట్టి
ధన్యులౌట మహాత్ముడో ధరణిపైన.

ఒక్కొక్కనాటి అవస్థ

గడ్డికి వాచిపోయి కడ
గండ్లకు మిక్కిలి చిక్కిపోయి, కన్
బడ్డ కసాయివానికిని
వల్లక పల్లెటిదిక్కు పడ్డ యీ
గొడ్డుకు తోఁక గూడ తుద
కున్ గఱువై పయిఁ బడ్డ యీగనిన్
గడ్డము పట్టి వేడికొను
కర్మము పట్టెను చావకుంటకున్.

కూసము కోటిరెడ్డిగారికి

నా సుగుణప్రసూనలత
నా సుత నా కవితా స్రవంతి రా
కాసుల పాలిటన్ బడి మొ
కాసకుఁ జిక్కిన మేకపిల్లయై
కూసెఁ గదయ్య! నా పసియు
కూసము విఱ్ఱిన మంచమయ్యె, నో
కూసము కోటిరెడ్డి! కవి
కోసము కూసము వేతె యున్నదా!

కవుల తరగతులు

ప్రుద్భిలి పరభావ మమ్ముగిల్చిన సాంద్యు
ప్రచురింతు రిపుడు ప్రబంధ కవులు
బండచదువు నేర్చి గుండె విఱ్ఱుచు వచ్చి
తడిసిపోయెద రవధాన కవులు
మేల్మి కొనాకుల మేసి యుంటను త్రైన
మాందురు నెమరున శాశుకవులు
ఫల్లాంగు రాళ్లుగాఁ బదగుంభనలఁ గొట్టి
జీవంబుఁ దీతురు చీడకవులు

ఇతర యెంగిలి కూఁతల నెన్నో కూసి
కవులుగాఁ జెలఁబుట్టి రీ గడ్డపైన
తెవులుగాఁ బుట్టుచున్నారు కవులు నేఁడు
చెదలుగాఁ బుట్టు గ్రుక్కింక చిత్తుక లేదు .

లక్ష్మి

వచ్చిభోగప్రదాని జీవాత్మ కలిగి
కులికి ప్రతివాని చేతిలో నలిగి నలిగి
వట్టి చిల్లర ముండగా పరిణమించి
జనుల నెంత యేడ్పింపఁ జొచ్చినది లచ్చి .

మాటలకు ప్రసన్నుఁడవు గాద

మృదు మాధుర్య గుణంపు మౌక్తికలకు ల
క్ష్మీదేవి ప్రసన్నత్వమై
న దినంబుల్ మును యెన్నఁడో చనిన వ
న్నా ! నేఁడు దౌర్జన్య దు
ష్పదవీ ప్రాప్త మదాంధకారిత ప్రభు
త్వ ఘోషపై నిల్చెనో
నది ప్రత్యక్షము కాఁగలా దెవరికై
సన్ జంకి పన్నంగగన్ .

రామాలయానికి వెళ్లినప్పుడు

దశరథుఁడు మురిసి తనివిఁ దీరని నోట
    రారా యటన్న గారాల పలుకు
తపసులు పరిపక్వత్వము సెంది కూర్మితో
    రామా యటన్న వరాలమున్గు
గుహుఁడు త్వత్పాదభూర్వహుఁ డయి తీవిచే
    విన్నట్టి సిలు మున్న చిన్ని చనువు
తమ్ముం డొగఁబడి కోదండమ్ము లాగెడి
    సీ యమాయకపు పన్నిటిచలువ
కోఁతి మూకలు సైతమ్ము గోలపెట్టి
జాలిపడినట్టి నీదు కష్టాలవాన
కెరలు సీతమ్మతల్లి భక్తి కిరణాలు
శోభితునిఁ జేసెఁ గాదె పట్టాభిరాము.

రైతు నిరుత్సాహము

ఆశామేఘము లెన్నియో చివురు మో
    హాకాశ మార్గాన నా
వేశాక్రోశగభీర గర్జనలు గా
    వించెన్ తుషారమ్ములతో
దేశారాధకుఁ డైన కర్షకుని యూ
    దేశానుకూలమ్ముగా
నాశీర్వాద విశారదాభ్రచయ వి
    ద్యావృష్టి వర్షింపదే.

## కూలివాఁడు — యజమాని

వంగి కాలి అప్పయు దిగమ్రింగి ముందు
చున్న జఠరాగ్నిఁ జల్లార్చుకొన్న కువ్వ
కూలివాఁడు ; రివ్వున వచ్చు గాలి బలిమి
వాని దన్నుకొని చనెనీవాఁడు డేగ.

## కూలిదోర

పెను మేరువును గూడ పెకలించి పిడళించు
లావు జీలుగ బెండు లాగు కాఁగ
గతికి పుట్టని నేలఁ గనకంబుఁ బండించు
చూపు కష్టదినాల తోఁపు కాఁగ
జగములు జీవించు శాంతరసము విలుక
మాటి మృత్యువధూటి శాటకాఁగ
జీవరాసులలోని జీవంబులను నిలుపు
శ్వాస భూదేవి నిత్రాణకాఁగ
దొరకు తెగురుచు తలఁపులు చెరకు లగుచు
సర్వ సర్వంసహాస్థలీ నిర్వహణము
మారణము కాఁగ జలధి కన్నీరు కాఁగ
కూలిదోర చచ్చె పట్టెడు కూడు లేక.

దయగల జమీందారు దగ్గఱకు వెళ్లినప్పుడు

సంపద కేమిగాని గుణ
సంపద కల్గినవారి కీర్తి భూ
షింపఁగ లోకముంగా కవి
జీవిత మంతయు ధారఁబోయుఁ, గీ
ర్తింపఁగ వచ్చినాఁడ భవ
దీయ వినిర్మల ధర్మబుద్ధి పా
లింపు ధరాతలేంద్ర ! ముర
ళీప్రియుఁ డేలుత మిమ్ము నిచ్చలున్ .

ఎందులో మీకు మాకు భేదం ?

మీ దివాణము నిండ మేలిమిగల ఛాయ
మా దివాణం బెన్న మశ్శివాయ
మీది సంస్థానంబు పేద సంత్రాణంబు
మాది సంస్థానంబు ఖేదనంబు
మీ దేవిడీ ముందు మృత్యుంజయుని చిందు
మా దేవిడీ లేవిడీ దటందు
మీ కొలువుకూటంబు సౌకర్య పటలంబు
మా కొలువుకూటంబు మంటపంబు
మీ కుమారులు సుకుమారు లాక లనరు
మా కుమారులు పలుమారు లాక లందు
ఇట్టివే కాని మీకు మా కేమిభేద
మెందు వెదకిన లేదు మహీతలేంద్ర .

నీ గొప్పలు మా తిప్పలు

కలవారింటఁ గలట్టి పెండ్లికొడుకే
కాంత ప్రదేశమ్మునన్
విలసత్పుష్ప సువర్ణరత్నమయ మా
ణిక్యాంకు తల్పంబుపైఁ
గులుకన్, జారులు పెండ్లిపందిట మహా
కోలాహలం బిచ్చు చి
న్నెలఁ బొగ్గొన్న విధాన నుండెను ప్రభో
నీలావు, మాచావుయున్.

ధర్మసంస్థాపకులు

కృతయుగంబున నా నృకేసరి రానిచో
కనకకశిపుబాధ కనులఁ బడదె
త్రేత సీతారాములే లేకయున్న రా
వణ రాజ్య మిపుడు చూపట్టకున్న
ద్వాపరంబున పంచపాండవుల్ లేనిచో
కురుపతి చెడుగు లంకురము గాదె
కలియుగంబున గాంధి కాంగ్రెస్సు లేచో
భువి నిరంకుశుల ప్రభుత్వబలము
దిన దినాభివృద్ధి యగుచు దిక్కులేని
బక్క రైతుల బలిగోరు రక్కసులకు
జయము గలిగి దేశమును ధ్వంసమును జేయు
చోరవమే యుండెడిది గాదె భరతమాత.

## ఆంధ్రులు

ముద్దుల పట్టిలన్ దెఱుఁగు మువ్వల
రావము వేణు నాదమున్
రద్దును జేయు త్రోవను స్వరాజ్య ర
ణంబును లాగు కోడె లీ
ప్రాఁగ్రక్కు గంగిరెద్దుల నిరోధము
చే వెస గాంచుచున్న వి
ద్దుర యేమి ఆంధ్రులకు ? నేఁటికి
నోటికి తాళ మేటికిన్ .

ఇలను గంగిరెద్దుకు దుక్కిటెద్దు కంత
తారతమ్య మున్నదో, అట్టి వారి కాంధ్ర
జాతి కంత వ్యత్యాస నిజమ్ము సుమ్ము :
ఆంధ్రపుత్ర ! నుస్నిగ్ధ మహా చ్చరిత్ర .

## పిచ్చి తల్లి

చుప్పనాతులు సూటి చెప్పు మాటల కింక
అలిగి బైరాగివై మెలఁగడు గద
మాయదారుల నెలఁ బోయి యోనాఁటికి
వెఱ్ఱిగా నడవికి వెడలఁడు గద
కోఁతి మూకలతోఁడ గోలఁ బెట్టుచుఁ బోయి
నడిసముద్రము నుక్కు కడఁడు గద—
రాక్షసాధములచే బాణావశిష్టుఁడై
యెమ్మెయి సంజీవి దెన్నఁడు గ
దా ; కడకు పడరాని బాధలు పడి పడి
తోయ్యాలివి గానకు నాతలఁ ద్రోలఁడు గద
ప్రేమ నిట్టి సీతారామవిభునిఁ బట్టి
ధన్య వగుదువె ? నీవు సీతమ్మ తల్లి.

## పిచ్చి తండ్రి

ఒరుల భార్యలఁ జెఱఁబెట్టు సురవిభునికి
బుద్ధిఁ జెప్పవైతివి గాని యుద్ధగతి
తుదకు నీదాఁక వచ్చిన సంద్రశిలకు
దండు వెడలితి గావె ? కోదండరామ.

## సమస్యలు

పంది పటుక్కునన్ గొఱికె పైదలి చెక్కిలి వింతయేమిరా ?

ఇందఱి చూపులోన భువ
నైక మనోహరియై తళుక్కు మ
న్నందము చిందులేయు దర
హాసిత శోభిత సుస్వరూపిణీ
చందము చాటు నోటికి వ
సంతగ వచ్చి విటుండొకండు శ్రీ
ప్పంది పటుక్కునన్ గొఱికె
పైదలి చెక్కిలి వింత యేమిరా

భుక్తాయాసముచే బరుండితి గదే పూర్ణేందు బింబాననా.

వక్తృత్వమ్ము నొసంగు కోమలసుధా
వారాశికిన్ పీఠికా
రక్తిన్ మాక్తికహారమై ముదమునా
మ్రావ్యాభిషేకమ్మునై
వ్యక్తం బయ్యెను గాని యిప్పుడొక శ్రీ
ద్రాఘ్వగ్యభోక్తుండనై
భుక్తాయాసముచే బరుండితి గదే
పూర్ణేందు బింబాననా.

## నీతివాక్యములు

భేషజము భిషగ్వరులకు
వేషము వేశ్యలకు గారవము విద్వాంసులకున్
రోషము స్థితి చెడు జనులకు
శేషము ఋణదాతల కగుఁ జెడియున్న తరిన్ .

కలకల లాడు ముఖంబున
కలవాఁ డీ లేనివానిఁ గని కములుచు ఆ
వెల వెలఁ బోవు మొగ మిన్నా
కలవానిని చూఁచి తేఁట గలదై యుండున్ .

కలవాఁ డింటికి వచ్చినఁ
కలవాఁడును లేనివాఁడు కాళ్లొత్తు నింతు గా
కలవాఁడు కానిపిమ్మట
నిలవిచ్చెద రయ్య మోముఁ బిగ్గించి వెసన్

లేని వాని చూపుల కున్నవాని, కున్న
వాని చూపులకడ లేనివాని, చూపి
ఎంతకాల మిట్లుడికింతు వీ జగత్తు
మాడి చిట్టెము గట్టెనో మాయగాఁడ .

వెఱ్ఱిధోరణి వడ్డ వెంగలప్పుడు వట్టు
　　వంచన రావద్దు కవ్వించ వద్దు
పగఁబట్టు కోడెత్రా చెఱఁబడ్డ పసుగెత్త
　　వెనుక చాటున గొట్టఁ దలఁచ వద్దు
మదపు టెన్గులగుంపు బెదరగోయుడి తెంపు
　　వెక్కిరించఁగ వద్దు నక్క వద్దు
నలిగి బలీ దెబ్బ తిన్న పులిని నోదార్పఁ
　　బోవద్దు దాపున మూర్గ వద్దు
ఘోరదారుణాఖిల సంక్షోభకార
ణాలవాలమైన క్షుధాగ్ని కీల నడుగు
కుములుచుండిన పేదజనముల కెదుట
పరమ సుకుమారతనమున దిగగ తగదు.

చాటునఁ జేరి ముష్కరులు
　　వాల వధింపఁగ సాహసింతు రే
పాటి వివేక మద్ది ప్రతి
　　భాగతి భాసితమైన సింహ మొ

కరటాము

చోప్పటనో గర్జనల్ సలుపు
చున్ గదలన్ బెదరంగఁ జొచ్చి యే
మాటునఁ జేరిరో పనికి
మాలిన కుక్కలు మొగ్గు కైవడిన్.

వ్యవసాయం

కవులు తీసికొసిన కాల్వగట్టు పొలమ్ము
విఱగఁ బండె నెంత ధరకుఁ బడునొ
కడకు రెడ్డి రెడ్డిగపు జడ్డిగములోన
మిడత కొట్టకుండ విడచు టెట్లు?

సంక్రాంతి

౧

మేదిని పుల్కరించెనుసుమీ, చివురించిన
యింతచిత్రము
తైదులు దిద్దితీర్చెడి కళావసికోసము
ఎంత చక్కగా
మోదముగూర్చునో చిగురు ముత్తెపు ముగ్గులు
ముద్దులొల్క యీ
వేదతపోవనమ్ము మురిపించెడి నవ్య
యుగోదయాశ్రమనన్ .

౨

కండలు కర్గి కాలువలుకట్టిన తెన్గు
పొలాన చక్కగాఁ
బండిన పంటలన్నింటిని బండ్లకునెత్తెడి
యింతపెద్ద బ్ర
హ్మాండమహేశ్వరుండు కుసుమాంజలి వెచ్చని
కౌగిలింతలో
నుండియు దేనికో వణకుచుండెను పాపము
కాచుబొట్టులో.

3

డీలయిపోయికూలెడి కుటీరముపై
కెగఁబ్రాకి, యెన్నిరో
మేలిమిపూలుపూచి, సుతిమెత్తని చక్కని
జీవనాలకై
తేలెడి పెద్దగుమ్మడి సతీమణి సంతతి
నేఁడు లేచు క
ల్లోలముసూచియే మొదడిలో, దలదాచు
కొనంగ జొచ్చెడిన్.

౪

ఎఱుగనివాఁ డెవ్వాఁడుక మహీజనులందఱి
పైనలేచి, పె
గ్గాఱుములు పెద్దగానుఱిమి యూళ్లను ముంచెడి
గాలివానతో
వఱదలువెట్టి, యాఘుములు పాపము దేలకో
నేఁడు తత్ప్రభల్
తెలుఁగుచుఁ దెల్లఁగ్రుంగె; ప్రతాపములెల్ల
బడాయిలాయెనా .

౫

ఆకలువచ్చి ఘుంజులు తయారయి కచ్చెరు
లేచి, చూడఁగ చ
ల్లారనిపౌరుషమ్ముగ గణావని కెక్కఁడి
కూఁతబెట్టి, దు
ర్వారమహామహీరుధిరవాహిని పొంగెడి
కత్తిగట్టి, బం
గారపుతెన్గులోగిలికిఁ గట్టెను రత్నపు
తోరణమ్ములన్ .

౬

దానకళాప్రవీణతకు
ధారుణిపైన సువర్ణహస్త ఘం
టా నిపుణైక శోభిత దృఢవ్రతు
లైన సహోదరాళి, సా
తానులఁ జేసి నెత్తిపయి
తామ్రపు టక్షయపాత్రఁ బెట్టి బి
చ్చానికిఁ బంపు బొమ్మలను
జల్లని కాలమ ! సాగనంపుమా.